వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 21వ తేదీ నుంచి, మాస్టర్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 24వ తేదీ నుంచి, ఎంబీఏ (ఈవినింగ్) ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడు, ఐదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 17వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈనెల 25వ తేదీ వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఏ లాంగ్వేజెస్ పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండు, మూడు సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.10,000 చొప్పున చెల్లించి ఈ నెల 38వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈనెల 18వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 16వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

వివిధ లా కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

- బడిని అప్‌గ్రేడ్ చేసేందుకు కృషిచేస్తా
- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మేకలమండి ప్రభుత్వ పాఠశాలలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని, చిత్రంలో డీఈఓ రోహిణి తదితరులు

బన్సీలాల్‌పేట్, జనవరి 8: పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి మేకలమండి పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయించేందుకు తనవంతు కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, కార్పొరేటర్ కె.హేమలత, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో కలిసి మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రెండు అంతస్తుల్లో 16 నూతన గదులను నిర్మించారని, పనులు ముగింపు దశకు చేరుకున్నాయని ఇంజినీరింగ్ విభాగం ఈఈ షఫీ ఆయనకు వివరించారు. ప్రస్తుతం 7వ తరగతి వరకు 614 మంది విద్యార్థులు ఉన్నారని, హై స్కూల్‌గా అప్ గ్రేడ్ చేస్తే పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, శేషగిరిరావు, రాజు, మల్లికార్జున్‌రెడ్డి, భరత్‌భూషణ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తలసాని విదార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ అధిక శాతం నిరుపేదలు ఉండే భోలక్‌పూర్ ప్రాంతంలో ప్రైవేట్ స్కూళ్లలో చదివించలేరని గుర్తించి, తాను సర్వశిక్షా అభియాన్ నుంచి రూ.1.15 కోట్లు మంజూరు చేయించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ తరువాత అదనపు గదుల నిర్మాణం కోసం నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రు.65 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. పిల్లలు రోజూ స్కూలుకు వస్తున్నారా లేదా అని తల్లిదండ్రులు గమనించాలని, ఇంటికి వచ్చాక వారికి మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యత బాగా లేకపోతే విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో చేసిన పూర్వ హెచ్ఎం మల్లికార్జున్‌రెడ్డిని, స్థానిక జర్నలిస్టులను ఎమ్మెల్యే తలసాని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి శ్రీధర్, డిప్యూటీ ఐఓఎస్ కస్తూరి, పాఠశాల హెచ్ఎం స్వరూప, బీఆర్ఎస్ నాయకులు జి.పవన్ కుమార్‌గౌడ్, ఏసూరి మహేశ్, లక్ష్మిపతి, వెంకటేశన్ రాజు, రాంబాబు, వెంకట్, నాగలక్ష్మి, లావణ్య, శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

లాలాగూడలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి తదితరులు

సికింద్రాబాద్, జనవరి 8: అడ్డగుట్ట డివిజన్‌లోని లాలాగూడలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అసంపూర్తి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజాభివృద్ధే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, సత్తయ్యగౌడ్, వసంత, పొన్నాల రాజు, అమర్, నర్సింగ్, ఎల్లయ్య, రవి, ఇస్మాయిల్, ఇంతియాజ్, కుమార్, మహేందర్, వెంకటేష్, శంకర్, రామస్వామి, దేవా, వరలక్ష్మి, శారద, నర్సమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వైకుంఠ ఏకాదశి ఆహ్వానం

సికింద్రాబాద్, జనవరి 8: సీతాఫల్‌మండిలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 10న నిర్వహించే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్ రావు నేతృత్వంలోని బృందం ఎమ్మెల్యేకు ఆహ్వానం అందించింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి రాజేష్‌సింగ్, ఆలయ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. బుధవారం ఆదయ్యనగర్‌లోని 18 టెంపుల్స్, నల్లపోచమ్మ ఆలయంలో 65 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి పూజ అనంతరం శబరిమలకు దర్శనం కోసం వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్‌యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, మహేష్‌యాదవ్, మహేందర్, జయరాజ్, ఓదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. – మారేడ్‌పల్లి, జనవరి 8:

పేదల వైద్య సేవలకు సహకారం

సీఎంఆర్ఎఫ్ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, జనవరి 8: ఆరోగ్య పరమైన అత్యవసర సమయాల్లో సీఎంఆర్ఎఫ్ తోడ్పడుతుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. అడ్డగుట్టకు చెందిన కె.రాముకు వైద్య సహాయం కింద రూ.లక్ష మంజూరు అయ్యింది. కాగా ఎల్వోసీ పత్రాలను మంగళవారం అందించారు. ప్రజా అవసరాలకు సీతాఫల్‌మండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎవరికీ లంచాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పద్మారావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పార్కుల అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కమిటీ

చిక్కడపల్లి, జనవరి 8: నియోజకవర్గ పరిధిలోని పార్కులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కమిటీని ఎమ్మెల్యే గోపాల్‌ను అభినందించారు. నూతన క్లబ్ అధ్యక్షుడు పీవీ నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి, కోశాధికారి దశరథ్, ఉపాధ్యక్షుడు కల్యాణ్ బుధవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ముఖ్య సలహాదారులు వెంకటకృష్ణ, మాజీ అధ్యక్షుడు ఎస్.రమేశ్ రెడ్డి, రఫీ అహ్మద్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, కె.నర్సింహ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు

సికింద్రాబాద్, జనవరి 8: వారసిగూడకు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు శ్రిష్టి శేషగిరిశర్మ నిర్వహించే గురు జ్యోతిష్యలయం ముద్రించిన క్యాలెండర్‌ను సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ బుధవారం సీతాఫల్‌మండిలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ఓయూలో ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు

జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: ఓయూ హిందీ విభాగం, వివేకానంద ప్రభుత్వ కళాశాల, సీతాఫల్‌మండి ప్రభుత్వ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఆర్ట్స్ కళాశాలలో 'అనువాదం – మారుతున్న దృక్పథాలు–అభివృద్ధి చెందుతున్న అవకాశాలు' అంశంపై నిర్వహించిన మూడు రోజుల సదస్సులో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సీసీఈ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ బాలభాస్కర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశిం, కేంద్రీయ హిందీ శిక్షణ మండల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు ప్రొఫెసర్ సత్రాజు, ద్రవిడ వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ, రిషబ్‌దేవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ'లో సదస్సు

బన్సీలాల్‌పేట్: నేషనల్ పెడికాన్–2025 పురస్కరించుకుని గాంధీ దవాఖానలో పీడియాట్రిక్ విభాగంలో తొలిసారిగా 'ఎసెన్షియల్స్ ఆఫ్ పిడియాట్రిక్ నర్సింగ్' అంశంపై నర్సులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ నీహెచ్ఎన్ రాజకుమారి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర. పీడియాట్రిక్ హెచ్ఓడీ ప్రొఫెసర్ వాసుదేవ్ మాట్లాడుతూ చిన్నారులకు వైద్య చికిత్స అందించడంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సదస్సులో పీడియాట్రిక్ ప్రొఫెసర్ జార్జ్, ప్రొఫెసర్ అజయ్‌మోహన్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ స్నేహ, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ వీరాంజనేయ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు నూతన ధర్మకర్తలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ ధర్మకర్తలుగా డి.రాజ్‌కుమార్, జి.సందీప్, వి.స్వాతివర్మ, పి.స్నేహలత, కె.కోదండపాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీ అనిల్‌కుమార్, ఫౌండర్ చైర్మన్ పిట్ల ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 8:

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 8: టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ఛే నంబర్, ప్రివేంటివ్ మెడిసిన్, ఫీవర్ ఆసుపత్రి, రాజేంద్ర ఆయిల్ మిల్ ఫీడర్ల పరిధిలో గురువారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఛే నెంబర్, ప్రివెంటివ్ మెడిసిల్ ఫీడర్ల పరిధిలోని గోల్నాక చర్చి, అకాశ్ నగర్ నాలా, తిలక్‌నగర్, ఛే నంబర్ వెజ్‌టేబుల్ మార్కెట్, దుర్గామెస్, శివాజీనగర్, హెచ్ఆర్డీ డిగ్రీ కాలేజ్, రత్న డిగ్రీ కాలేజ్, నారాయణగూడ ఫ్లైఓవర్, రెడ్డి కాలేజ్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఫీవర్ ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని అంజయ్య క్వార్టర్స్, ఫీవర్ ఆసుపత్రి, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ బంక్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాజేంద్ర ఆయిల్ మిల్ ఫీడర్ పరిధిలోని హిమాయత్‌నగర్ ఎమ్మార్వో ఆఫీసు, సోప్ ఫ్యాక్టరీ, అచ్చయ్యనగర్, ఆర్టీసీ కళ్యాణ మండపం, రాజేంద్ర ఆయిల్ మిల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

నేడు లష్కర్‌లో

బేగంపేట్, జనవరి 8: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్ధేశించిన సమయాల్లో నేడు (గురువారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ సబ్‌స్టేషన్ కేవీ లేడీస్ హాస్టల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బీఈడీ కాలేజ్, మాణికేశ్వర్‌నగర్, యాదయ్యనగర్, మసీదు, మోడల్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. అలాగే వడ్డెర బస్తీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వడ్డెరబస్తీ ఏరియా, రైల్వే ట్రాక్ లైన్ ఈటీసీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

మారేడ్‌పల్లి, జనవరి 8: తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతులు సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టీజీ సెట్ 2025కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మహీంద్ర హిల్స్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సునీత బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2024–25 విద్యా సంవత్సవరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. తల్లిండ్రుల వార్షికదాయం పట్టణాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు ఉండాలన్నారు. విద్యార్థులు https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 23వ తేదీన జరిగే టీజీసెట్–2025లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు ఉంటాయని వివరించారు. కులం, ఆదాయం సర్టిఫికెట్ల నంబర్, ఆధార్ కార్డు నంబర్, బర్త్ సర్టిఫికెట్, ఒక ఫొటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చివరి తేదీ ఫిబ్రవరి 1 వరకు, ఇతర వివరాల కోసం 97045 50236 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఏడుగురికి ఏఆర్‌లుగా పదోన్నతి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో పనిచేస్తున్న ఏడుగురు ఆఫీస్ సూపరింటెండెంట్‌లను అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఏఆర్)లుగా, ఒక ఏఆర్‌ను డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు వారికి ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ అధ్యాపకులకు సీఏఎస్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) కింద పదోన్నతులు కల్పించేందుకు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హత ఉన్న అధ్యాపకులు ఈనెల 25లోగా సంబంధిత ధ్రువపత్రాలతో కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

11న ఉత్సవ యాత్రను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, జనవరి 8: అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు దేశబోయిన నర్సింగ్‌రావు, సుబ్బారావు బుధవారం తెలిపారు. ప్రతి ఆలయంలో రాముల వారికి పూజలు జరగాలని కోరారు. శనివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు చిలకలగూడ హనుమాన్ మందిరం నుంచి బౌద్ధనగర్ రామాలయం వరకు జరిగే ఉత్సవ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలు చేరుకోండి

కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలలత

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8: విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ పిలుపునిచ్చారు. ఓయూ సివిల్స్ అకాడమీలో ఉచిత సివిల్ సర్వీసెస్, పోటీ పరీక్షల కోచింగ్‌ను బుధవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ కుమార్‌తో పాటు, పోటీ పరీక్షల నిపుణులు ఎం.బాలలత, ప్రొఫెసర్ చింత గణేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠినమైన అంశాలను సులభతరంగా అర్థం చేసుకునే స్మార్ట్‌వర్క్‌తో కూడిన అధ్యయనం విద్యార్థులను ప్రభుత్వ అధికారులుగా చేస్తుందని అన్నారు. నాణ్యమైన పుస్తక సేకరణే విజయానికి ప్రధానమెట్టు అని అభివర్ణించారు. కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, కోఆర్డినేటర్ డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి మృతదేహానికి నివాళి

నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 8: గుండెపోటుతో యునైటెడ్ కింగ్‌డమ్(యు.కె)లో మృతిచెందిన అడిక్‌మెట్‌వాసి గంగం రాంరెడ్డి (35) మృతదేహం ఎట్టకేలకు నగరానికి వచ్చింది. గతనెల 25న వాకింగ్ చేస్తూ యూకేలో గుండెపోటుకు గురైన మృతి చెందాడు. మృతదేహం తరలింపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన కుటుంబ సభ్యులు ఎట్టకేలకు 15 రోజుల తరువాత స్వస్థలానికి తీసుకువచ్చారు. బుధవారం మధ్యాహ్నం రాంరెడ్డి మృతదేహం అడిక్‌మెట్ లలితానగర్‌కు తలించి అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంతకు ముందు రాంరెడ్డి మృతదేహాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ సందర్శించి నివాళులర్పించారు. మృతుడి తండ్రి నర్సింహారెడ్డిని ఓదార్చారు

సుభాష్ చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

చిక్కడపల్లి, జనవరి 8: ప్రముఖ విద్యవేత్త కె.సుభాష్ చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ కె.సుభాష్ చంద్రారెడ్డి 20 వర్ధంతి బుధవారం చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ కేవీపీ రామచంద్ర రావు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మనోజ్ రెడ్డి, చంద్రతేజ్‌రెడ్డి, ప్రణవ్, శివకుమార్‌గౌడ్, రామారావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

50 పడకల మంజూరుకు కృషి

అమీర్‌పేట్: అమీర్‌పేట్